చింపిరి జుట్టు, బిత్తర చూపులు, తత్తర అడుగులు, మురికి శరీరం, అర్థం లేని మాటలూ కలిసి అతనో పిచ్చోడు. మొలకో చిన్న గుడ్డ ఉంది. ఆరు నెలలుగా వీధుల్లో తిరుగుతూ పిల్లలకు ఆట వస్తువయ్యాడు. శలవైనందున ఆగడం పెరిగి వాళ్ళు రాళ్ళుసురుతున్నారు. చురుక్కుమనగానే గెంతుతోంటే పకపకలాడుతున్నారు. ఇంతలో రోడ్డుపై ఓ లారీ విసురుగా రావడం, అది ఓ మనిషిపైకెక్కడం, అతనాక్రందన చేయడం జరిగాయి. పిల్లలందరూ 'పాలో'మని లారీ చుట్టూ చేరారు. పిచ్చతను తన లోకంలో తానున్నాడు.

# ఔరా! జరిగిందా!

- షేక్ మస్తాన్‌వలి

షాక్ నుండి తేరుకొన్న డ్రైవర్ లారీని వెనక్కు లాగాడు. మనిషి పైనున్న టైర్ రోడ్డుపై కొచ్చింది. క్షత గాత్రుడు గాలి పీల్చుకోవాలని చూశాడు. కుదర్లే. చని పోయాడు.

శవం వెల్లకిలాపడుంది. వయస్సు నలభై ఉండొచ్చు. నల్లగా, పొడవుగా ఉన్నాడు. క్రాపు చెది రింది. బట్టలు రక్తంతో తడిసాయి.

"డ్రైవర్ కళ్ళు మూసుక తోలాడండీ!", వాడ్ని కాదండీ..... లైసెన్సిచ్చినోడ్నానాలి!", "చూస్తా...చూ స్తా...నిండు ప్రాణాలు తీశాడుగా!", "అయినా... రోడ్డు క్రాసింగ్‌లో జాగ్రత్తగుండాలి!" చూపర్లు తలో మాటంటున్నారు.

ఎస్సై వెంకట్రావ్ రంగప్రవేశం చేశాడు. శవం తాలూకు వారికై ఎంక్వయిరీ జరిగింది. ఎవరూ రాలేదు. లారీని సీజ్ చేసి డ్రైవర్‌ను పట్టుకున్నారు. అతను లబోదిబోమంటున్నాడు. స్పాట్‌ను రకరకాల యాంగిల్స్‌లో ఫోటోలు తీసారు. పంచనామా ముగి సింది. ఎఫ్.ఐ.ఆర్‌లో డ్రైవర్‌పై కేసు బనాయించారు.

రాత్రి ఏడైంది. డాక్టర్ పోస్టుమార్టమ్ రేపని తేల్చాడు. శవం కాపలా కిట్టయ్య, రంగయ్య అనే కాని స్టేబుల్స్‌కప్పగించబడింది. సర్వీస్‌లో కిట్టయ్య జూని యర్. వయస్సు ముప్పై. ఎర్రగా,బొద్దుగా ఉన్నాడు. ధైర్యవంతుణ్ణన్న గర్వమెక్కువ. రంగయ్య నలభైలో నల్లగా, ఎత్తుగా ఉన్నాడు. భయస్తుడు. కిట్టయ్యంటే ఈర్ష్య.

వెట్టోళ్ళు శవాన్ని రిక్షాపై వేశారు. పి.సి.లు ఎస్కా ర్టుగా అది మార్చురీకి చేరింది. చెరువు కట్టకొమ్ము నున్న దాన్ని పీనుగల కొట్టంటారు. అది బ్రిటీష్ కాలం నాటిది. అందులో ఓ గది, పంచా ఉన్నాయి. గదిలో ఎత్తు బల్లా శవం డిసెక్షన్‌కు, పంచాలో చిన్న బల్లా కూర్చోటానికి వాడుకుంటారు.

వెట్టోళ్ళు శవాన్ని తెస్తుంటే రంగయ్య టార్చేసి తలుపు రెక్కలు తెరచి స్విచ్ ఆన్ చేశాడు. కాని లైట్ వెలగలేదు.

"బిల్లు కట్లేదని కరెంట్ కట్‌లాగుందన్నా!" కిట్టయ్య టార్చేసి దారి చూపాడు.

"తూః! ఈ డాక్టరికివేం పట్టవయ్యా! అదేనేమో రాత్రయితే కోతలేదంటాడు!" విసుక్కొన్న రంగయ్య టార్చి బల్లపైకేశాడు.

శవం దభేల్నపడింది. దాని వంటినున్న బట్టలు లాగి మొలకో గుడ్డ చుట్టారు.

కిట్టయ్య తలుపు లాగి గడి పెట్టబోయాడు. అది పడ్లేదు. "ఏందన్నా...ఇదీ రిపేరా?" ముఖం చిట్లిం చాడు.

"ఎల్తాం దొరా!" వెట్టోళ్ళు రిక్షాతో వెళ్ళారు.

పి.సి.లు బెంచ్‌పై కూర్చున్నారు. కిట్టయ్య టార్చేసి పరిసరాలు చూస్తోంటే రంగయ్యా చూపు మరల్చాడు.

చీకట్లో చింత చెట్లు కొమ్మల్నరబోసుకొని దయ్యాల్లా ఉన్నాయి. ఆగాగొచ్చే గాలి విసుర్లు, చెట్లపై గూబల అరుపులు, గడ్డి మొక్కల్లో కీచుల రొదలు, చెర్లో కప్పల బెకబెకలు, ఊర్లో కుక్కల భౌభౌలు,... దూరంగా పొలాల్లో నక్కల వూలలు, వాటి మధ్య పీనుగుల కొట్టు.... కలసి వాతావరణం భీతిగొలిపేదిగా వుంది.

"...ఇట్లాటి చోట శవం కాపలానా?! దేవుడా! బుద్ధి లేక ఒప్పుకున్నా! అయినా కిట్టిగాడెట్టాపోతే... ఏంది? వాడు ధైర్యంగా కాపలాకెళ్తున్నాడని ఈర్ష్యతో బయల్దేరా! ప్చ్!....ఇప్పుడు కాదంటే ఉన్న పరువు పోద్ది! ఎలాగో గడిపేయాలి!" పైబడే పిరికి నీడల్నది మేసి గుంభనంగున్నాడు రంగయ్య.

"ఏందన్నా?...ఈడో వీద్దీపం గూడా లేదు! ఏమైనా సరే....ఎస్సైకు చెప్పి ఆ ఏర్పాటు చేయిం చాలి!" కిట్టయ్య మౌనాన్ని బద్దలు చేశాడు.

"అట్టాగే సేయాలయ్యా!...నాయాల్ది! ఆయన కేం!...ఇంట్లో ఎచ్చగా తొంగున్నాడు! చలిలో, చీకట్లో చచ్చేది...మనమేగా!"

''నా సర్వీసులో ఇట్లాంటి శవం కాపలాలెన్నన్నా! అందులో సగానికి పైగా ఒక్కడ్నే కాసా! నాకసలు భయమే లేదు! ఎంతైనా ప్రాణముంటే అవి మనుషు లేగా!'' కిట్టయ్య సాహాసినని చెప్పకనే చెప్పాడు.

'' నాకూ....అంతే!'' రంగయ్య బింకం జారనివ్వ లేదు. కాని లోపల దడగాను వుంది. కారణమతనికిదే మొదటి సారి.

''అన్నా! చెబితే నమ్మవుగాని...ముఠా తగాదాల్లో ఓ శవముంది చూశావ్!''

''నే చూడ్లేదే!''

''నువు కాదన్నా! నే చూశా?

''అట్టాగా!''

''నిజంగా గుండెలదిరే సీనన్నా!''

''శవమంటే అంతేగదయ్యా!''

''అట్టా కాదన్నా! కాళ్ళు, చేతులు, తల నరికి మొండెం పక్కన బెట్టారు! ఆయాల నేనొక్కడ్నే కాపలా!''

''బచ్చాగాడు! బడాయేత్తున్నాడు!'' గొణుక్కొని, ''ఆc! అలాంటివి మనకు మామూలే గదయ్యా!'' అని కిట్టయ్యను నీరుగార్చాడు.

''ఈర్ష్య...ముండాకొడుక్కి! ఎదుటోడి గొప్పొప్పు కోలేడు!'' కిట్టయ్య మనస్సు ఈసడించింది.

''సరే కిట్టయ్యా! నే భోంచేసొత్తా! తర్వాత నువ్వె ల్దుగాని!'' రంగయ్యెళ్ళాడు.

చుట్టూ ఓ సారి చూసి కిట్టయ్య బెంచ్‌పై ధీమాగా కూర్చొని సిగరెట్టు వెలిగించాడు. ''వచ్చే ఆగస్టు పంద్రాకు ఈ స్టేషన్లో ధైర్యానికిచ్చే మెడల్ నాగ్గాకింకె వరికొస్తది! నాయాల్ది....ఎస్సైకి గట్టిగా చెప్పాలి! అప్పుడు గాని ఈ రంగిగాడు కుళ్ళి కుళ్ళి చావడు!'' ఊహాలు రేగుతుంటే దమ్ము జోరు పెంచాడు.

గంట గడిచింది.

రంగయ్యొచ్చి కిట్టయ్యను భోజనానికి పంపాడు.

ఒంటరైనతనకి బిక్కు బిక్కుగుంది. ధైర్యాన్ని కూడగట్టటానికి టార్చ్, లాఠీలను చేతులతో తడిమి చూసుకొన్నాడు. చలేస్తోంటే మఫ్లర్ చుట్టుకున్నాడు. ఇప్పుడు స్థిమితంగుంది.

చాలా సేపటికి వాచ్ చూసుకొన్నాడు. పదిన్న రైంది. ''వెధవ నాయాలు కిట్టిగాడింకా...రాలే! ఏడ... సచ్చాడో? మనిషి ఒంటిగున్నాడే...వద్దామనే ఇంగితం గూడా లేదు. దున్నకు!'' గొణుక్కుంటూ బెంచ్‌పై నడుం వాల్చాడు. అలసున్నాడేమో నిద్ర పట్టేసింది.

ఉన్నట్లుండి ఓ సారి 'ధబ్!' ఆపై 'ఊcc'.... 'ఊcc'....అనే శబ్దాలు వినిపిస్తే మేల్కొని చెవులు రిక్కించాడు. ''నిజమే! ఎక్కడ్నించి?'' టార్చేసి చుట్టూ చూశాడు. ఏం కనిపించలేదు. శబ్దం కూడా ఆగింది.

''ఆc! భ్రమ'' సర్దుకొని పడుకోబోయాడు. ఈ సారి ''ఊccc...ఊccc''లతో ''హిc...హిc!.... హిc...''లు వినిపించాయి.

''లాభం లేదు! చూడాల్సిందే! శవాన్నెవడైనా ఎత్తుకపోతే తలకొత్తది!....అయినా కిట్టిగాడొత్తే బాగుండు!'' మెల్లగా లేచి టార్చేసి కలియ చూశాడు.

శబ్దమెక్కడ్నించో తెలిసింది.

అది....శవం గది!

ఈ సారి గుండెల్లో శతాబ్ది ఎక్స్‌ప్రెస్ పరుగెత్తింది. అమ్మమ్మ చెప్పే దయ్యాలు గుర్తొచ్చాయి. ఐనా తప్ప దు!...డ్యూటీ కదా!

గది తలుపులు తెరిచాడు. కిర్రన్నాయి. గాలి తెర వీచింది. గుడ్లగూబలరుస్తోన్నాయి. మిణుగురు పురు గులు మెరుస్తోన్నాయి. ''శ్రీఆంజనేయం!...ప్రసన్నాం జనేయం!'' అంటూ టార్చ్,లాటీలు పట్టుకొని భయం భయంగా లోనికడుగెట్టాడు.

''ఊccc!....ఊccc!'' టార్చి వెలుగులో నల్లటా కారం వురిమి ''హిc ...హిc!....హిc...'' అని ఇకిలిస్తూ బల్లపై కూర్చొని చేతులు గాలిలో వూప సాగింది.

''శవమిక్కడే గదా....వేశాం! మరదెటెళ్ళింది!... భయం ఆవహించింది. దెబ్బతో వణుకు మొదలైంది.



చెమటలు ధారలయ్యాయి. భూమి కదిలినట్లయింది. అవయవాలు పట్టు తప్పాయి. స్పృహ కోల్పోయి దభే ల్మని పడ్డాడు. చేజారిన టార్చ్ ఆరిపోయింది. గది చీకటైంది. నిశ్శబ్దం ఆవహించింది.

అరగంట కొచ్చిన కిట్టయ్య ఖాళీ బెంచ్ చూసి " ఈ దొర ఒకటికో, రెంటికో వెళ్ళుంటాడు...అదరు నా కొండె!'' అనుకొని కూర్చున్నాడు. ఎంతకూ రంగయ్య రాకపోటంతో అనుమానమొచ్చి లైటేసి చూశాడు. తలుపు తెరచుండడం ఆశ్చర్యమనిపించింది. లేచి గదిలో కడుగెట్టి పరిక్షించాడు. రంగయ్య నేలపై పడు కున్నాడు. చలనం లేదు. ''ఏమైందిరా....దేవుడా!'' ఆత్రంగా రంగయ్యను చేరబోయాడు. కాని ''హిః...! హిః!....! హిః...'' అనే నవ్వు అతన్నాపింది. అటుగా వెలుగు, చూపు మరల్చాడు.

''ఊః! ఊః!'' బల్లపై ఉన్న నల్లటి ఆకారం వురిమి చూస్తోంది. కళ్ళు ఎఱ్ఱగున్నాయ్. పళ్ళు తెల్లగున్నాయ్. చేతులు నల్లగున్నాయ్. గోళ్ళు మెలి తిరుగున్నాయ్.

అంతే! అతని మొండి ధైర్యానికి గండి పడింది. కళ్ళు బైర్లు కమ్మాయి. గుండె వేగం పెరిగింది. చెమ టలు కారుతోన్నాయ్. ''బాబోయ్! శవం దయ్య మైంది! రంగయ్య నేసి....నా కోసం కూకుంది. బతి కుంటే బలుసాకు తినొచ్చు!'' అరుచుకుంటూ బయ టకు పరుగెత్తాడు.

ఆ పరుగు ఎస్సై ఇంటి ముందాగింది.

''స్సార్! స్సా...ర్! అట్టా దయ్యమైన శవం దెబ్బకు రంగయ్య నేల కూలాడు.! కాసేపయితే నా గతీ...అదే! ఎలాగో బయటపడ్డా!'' కాలింగ్ బెల్ నొక్కి ఎస్సైను నిద్రలేసి విషయం గసపోసుకుంటూ ఏకరువు పెట్టాడు. భయం తన్నూపేస్తుంది.

''డేరింగ్ ఫెలో! ఇతనే....ఇలా అయ్యాడంటే సమథింగ్ రాంగ్!... సమథింగ్ రాంగ్!'' గొణుక్కొని ఎస్సై, ''దయ్యమేంటి కిట్టయ్యా? చిత్రంగంటు న్నావ్'' అన్నాడు.

''లేద్సార్! కళ్ళా రా...చూశా!''

''మరి....శవమేమైందయ్యా?''

''అదే గద్సార్....దయ్యమైంది! ఇంతింత కళ్ళేసు కొని శవం బల్లపై నుండి నాపై దూకబోయిందంటే... నమ్మరేం!'' కంగారులో అతని గొంతు బొంగరు పోయింది.

''చూద్దాం...పద!'' ఎస్సై నిమిషాల్లో తయార య్యాడు. స్టేషన్‌కెళ్ళి ఇంకో నలుగురు పి.సి.లను, ఫైవ్ లోడ్ టార్చ్‌ని తీసుకొని జీపులో మార్చురీ చేరాడు.

అక్కడ టార్చ్ వెలుగు గది ఫ్లోర్‌పై బడింది.

ఎదురుగా రంగయ్య పడున్నాడు. ముక్కు దగ్గర చేయుంచి పరిక్షించిన ఎస్సై, ''ఊపిరుంది! షాక్‌లో వున్నాడు...అంతే! జీపులో కి చేర్చండి!. అని పి.సి. లకు పురమాయించాడు. వాళ్ళలాగే చేశారు.

ఆపై టార్చ్‌ని శవం బల్లాపై వేశాడు. ఆశ్చర్యం! అక్కడ శవం లేదు! ఆ స్థానంలో వున్న ఓ నల్లటి ఆకారం, ''హిః! హిః! హిః!'' అంటూ బల్లపై నుండి దూకింది. కళ్ళు చింత నిప్పుల్లాగున్నాయి. జుట్టు చింద రవందరగుంది. చేతులు వంకర్లుపోతున్నాయి.

అందరూ భయంతో గడ్డకట్టి ఒకర్నొకరు పట్టుకు న్నారు.

''ఓ గుడ్ గాడ్! పి.సి. చెప్పేది....వా స్తవమే! శవం...దయ్యమైంది! సందేహం లేదు! ఇక మా పనీ.... ఫినిష్షే!'' ఎస్సై కూడా జావ కారాడు.

''నో!....నో!....అ లంటి స్కోపే లేదు! అది...దయ్యం కాదు! " ఓ వైపు తర్కం వాదిస్తోంటే; మరోవైపు మేథస్సు, ''అలా కాకపోతే... శవమె క్కడ?'' అని నిలదీయసాగింది. ''ఏమైనాసరే....దాని బారి నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి!'' మన స్సింకో వైపు హెచ్చరిస్తోంది. ఈ తర్జన భర్జనల్లో అతను చాలా సేపు నిశ్చేష్టు డయ్యాడు. చివరికెలాగో ధైర్యం చేసి టార్చి వెలుగును బల్లా రెండో వైపుకే శాడు.

ఆశ్చర్యం! శవం గోడ పక్క పడుంది.

అంతే! ధైర్యం తేరుకొంది. ఆలస్యం చేయకుండా లైటు ఆకారం వైపు తిప్పి ముందుకు నడిచి, క్షుణ్ణంగా పరిక్షించాడు.

సస్పెన్స్ తీరింది.

అతను...ఆర్నెల్లుగా ఊర్లో తిరుగుతోన్న పిచ్చోడు!

''అంటే...అతగాడు రాత్రిళ్ళు గొళ్ళెం లేని మార్చు రీలో శవం కోసే బల్లాపై పడుకుంటున్నాడన్నమాట! అలవాటుగా ఇవ్వాళా రంగయ్య కునుకు తీసేట ప్పుడు గదిలో చేరి బల్లపై నుంచి శవాన్ని కిందకు నెట్టి పడుకున్నాడు.! ఆ అలికి కి నిద్ర లేచిన రంగయ్య పిచ్చోడ్ని చూసి శవం దయ్యమైందనే భ్రమలో కళ్ళు తేలేశాడు. తరువాతొచ్చిన కిట్టయ్యా అదే భావనతో భయపడ్డాడు. అయితే...కాస్త దమ్మున్నోడు గనుక తట్టుకొని నా దగ్గరి కొచ్చాడు.! విషయాన్నంచనా వేసి వివరించాడు ఎస్సై.

''ఔరా! జరిగిందదా!'' అందరూ నోళ్ళు తెరిచారు.

ఆపై ఎస్సై పిచ్చోడ్ని లాక్కెళ్ళి జీపెక్కించాడు. కిట్ట య్యతో మరో ఇద్దర్ని శవం కాపలాకొదిలి అందరెళ్ళి పోయారు.

రంగయ్య హాస్పిటల్లో మరునాటికి కోలుకొ న్నాడు. ఈ ఒక్క అవాంఛితం తప్ప పై ఘటన వలన జరిగిన మిగిలినవన్నీ వాంఛితాలే.

అవి :

**ఒకటి** : మార్చురీకి కరెంట్, గొళ్ళెం, తాళం రావడం.

**రెండు** : వీధి దీపం ఏర్పాటు!!

**మూడు** : కిట్టయ్య గర్వంతో పాటు రంగయ్య ఈర్ష్య

*

